**ఒప్పందాల పర్యవేక్షణకు ఇన్వెస్టర్స్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు**






# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


**నాగార్జున సాగర్ డ్యామ్ రెండుగేట్ల ఎత్తివేత**





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 229 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- గురువారం 15 ఆగస్టు 2024


## రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



**హైదరాబాద్,ఆగస్టు14(పిసిడబ్ల్యూ న్యూస్):**భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల పోరాటాలు, మరెందరో బలిదానాల ఫలితంగా సాధించుకున్న దేశ స్వాతంత్ర్య ఫలాలు చివరి గడపకూ చేరిన నాడే సంపూర్ణ సార్ధకత చేకూరుతుందని అన్నారు. మహాత్మా గాంధీ నడిపించిన భారత స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో శాంతియుత మార్గంలో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం, ప్రజల సహకారంతో పదేండ్ల అనతికాలంలోనే దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అన్నిరంగాల్లో సబ్బండ వర్గాల అభ్యున్నతి దిశగా దేశ పాలకుల కార్యాచరణ మరింత చిత్తశుద్ధితో అమలుచేసి ఫలితాలు సాధించడం ద్వారా మాత్రమే స్వాతంత్ర్య పోరాట త్యాగధనులకు మనం అర్పించే ఘన నివాళి అని కేసీఆర్ పేర్కొన్నారు.

# హైదరాబాద్ చేరుకున్న సీఎం రేవంత్ బృందం

## శంషాబాద్‌లో ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



**హైదరాబాద్,ఆగస్టు14(పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డి బృందం విదేశీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్ చేరుకుంది. అమెరికా, దక్షిణకొరియాలో సీఎంతో పాటు, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు పర్యటించారు. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా ఆయా దేశాల్లో వివిధ సంస్థల ప్రతినిధులతో సీఎం బృందం సమావేశాలు నిర్వహించింది. సీఎం బృందానికి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికారు. అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి అమెరికా, దక్షిణ కొరియా పర్యటన విజయవంతంగా ముగిసిందని శ్రేణులు పెద్ద ఎత్తున విమానాశ్రయానికి చేరుకున్నారు. పెట్టుబడులే లక్ష్యంగా సీఎం విదేశీ పర్యటన సాగగా.. చాలా రోజుల తర్వాత రేవంత్ రెడ్డి హైదరాబాద్ కు చేరుకున్నారు. ఈ నెల 3న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాకు వెళ్లింది. 10న అమెరికా నుంచి బయలుదేరి

వివరాలు 2లో

## ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియర్

- హైకోర్టు తీర్పుపై స్టే విధించిన సుప్రీం
- నియామకాన్ని అడ్డుకోలేమన్న సుప్రీం కోర్టు







## కంపు కొడుతున్న పల్లెలు, పట్టణాలు

- కాంగ్రెస్ పాలనలో పారిశుద్ధ్యం కొరవడింది
- నిధులు విడుదల లేక నీరసించిన గ్రామాలు
- మాజీమంత్రి కెటిఆర్ ఘాటు విమర్శలు

## ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ దుష్ప్రచారం: సజ్జనార్



**హైదరాబాద్,ఆగస్టు14(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోలను ప్రైవేట్ పరం చేస్తున్నారని జరుగుతున్న ప్రచారం అవాస్తవమని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది. సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించేలా కొందరు చేస్తోన్న ఈ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ ప్రకారమే పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి సంస్థ తీసుకొస్తోందని పేర్కొంది. డిపోల్లో ఎలక్ట్రిక్ బస్సులతో సహా అన్ని బస్సుల ఆపరేషన్స్ నిర్వహణ పూర్తిగా టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతుందని, అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని వెల్లడించింది. ఈ మేరకు సదరు సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా సుధీర్ఘ పోస్టును పంచుకున్నారు.

# నేడు సీతారామకు ప్రారంభోత్సవం

- సిఎం చేతుల మీదుగా పైలాన్ ఆవిష్కరణ
- వైరాలో భారీ రైతు సభ..చివరిదశ రుణమాఫీకి నిధుల విడుదల



**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు14(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. దశాబ్దాల సాగు నీటి కల సాకారం చేసే సీతారామ ప్రాజెక్ట్‌ను ఆగస్టు 15న ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేయనున్నారు. ముల్కలపల్లి మండలం పూసుగూడెం వద్ద పైలాన్ ఆవిష్కరించనున్నారు. పంప్ హౌస్ మోటార్లు స్విచ్ ఆన్ చేసి డెలివరి సిస్టర్న్ వద్ద గోదారమ్మకు సీఎం రేవంత్ పూజలు చేయనున్నారు. స్వాతంత్య్రదినోత్సవం రోజు గోల్కొండ కోటలో సీఎం రేవంత్ జెండా ఎగరేశాక హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరాకు చేరుకోనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లను ప్రారంభించిన అనంతరం అక్కడే భోజనాలు చేసుకుని వైరాలో జరుగనున్న భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించనున్నారు. అక్కడే తుదివిడత రుణమాఫీని కూడా ప్రారరంభించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ పర్యటన ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్ట్ తన రాజకీయ జీవిత సంకల్పమన్నారు. వైరా రైతు రుణమాఫీ సభ చరిత్రలో నిలుస్తుందని పేర్కొన్నారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయాలనే సీతారామ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశామన్నారు. గత ప్రభుత్వం 8 వేల కోట్లతో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆగస్ట్ 15న వైరాలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. రైతాంగం తలరాత మార్చే సభగా వైరా సభ నిలవనుందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. 'నా జీవిత కోరిక సీతారామతో తీరింది' అని అన్నారు. ఃూగా... రెండు రోజుల క్రితం సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.11న పుసుగూడెం, కమలాపురం పంపుహౌస్?ల వద్ద మంత్రులు పర్యటించారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్-2 ట్రయల్ రన్‌ను మంత్రులు ప్రారంభించారు. అలాగే ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులు రుణ విముక్తి కానున్నారు. సీతారమ ప్రాజెక్ట్ ప్రారంభం అనంతరం వైరా బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రుణాలను మాఫీ

వివరాలు 2లో

## కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి గృహ జ్యోతి పథకం వర్తింప చేయండి : భట్టి విక్రమార్క



**హైదరాబాద్,ఆగస్టు14(పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యుత్ ఉత్పత్తి విషయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. మహాత్మ జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో ట్రాన్స్ కో, జెన్ కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జెన్ కో నిర్వహించే విద్యుత్తు ఉత్పత్తి రంగ సంస్థల్లో ఏర్పడే

వివరాలు 2లో

# నాగార్జున సాగర్ డ్యామ్ రెండుగేట్ల ఎత్తివేత



**నల్గొండ,ఆగస్టు14(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలోని నాగార్జున సాగర్ నిండుకుండను తలపిస్తున్నది. ఇటీవల భారీ వర్షాలకు ఎగువ నుంచి వచ్చిన భారీ వరదలతో ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తున్నది. ప్రస్తుతం సాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకున్నది. దీంతో అధికారులు రెండు క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. అదేస్థాయినీటిలో నీటిమట్టం ఉన్నది. ప్రస్తుత, పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలుగా ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం జలాశయానికి ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో 46,679 క్యూసెక్కులుగా ఉన్నది. ఇదిలా ఉండగా.. గత సోమవారం వరకు 18 సాగర్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదిలిన విషయం తెలిసిందే. ప్రవాహం తగ్గడంతో అధికారులు క్రస్ట్ గేట్లను మూసివేసి.. ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నింపారు. తాజాగా డ్యామ్ నీటిమట్టం గరిష్ఠానికి పైనుంచి వస్తున్న నీటిని.. అదే స్థాయిలో దిగువకు వదులుతున్నారు.

# సుంకిశాల ప్రాజెక్టు డైరెక్టర్ బదిలీ..

**- సర్కిల్-3 అధికారులపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు..!**



**హైదరాబాద్,ఆగస్టు14(పిసిడబ్ల్యూ న్యూస్):**ఇటీవల నిర్మాణంలో సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అధికారులపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్‌పై సర్కారు బదిలీ వేటు వేసుంది. ఇక ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్ సర్కిల్–3 అధికారులైన సీజీఎం కిరణ్, జీఎం మరియరాజ్, డీజీఎం ప్రశాంత్, మేనేజర్ హరీశ్‌పై సస్పెన్షన్ విధించింది. ఈ మేరకు పురపాలకశాఖ కార్యదర్శి దాన కిశోర్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. సుంకిశాల ఘటనపై జలమండలి ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకున్న ప్రభుత్వం.. నిర్మాణ సంస్థకు సైతం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. హైదరాబాద్‌కు తాగునీరు అందించేందుకు నాగార్జున సాగర్ వద్ద పంప్‌హౌస్ నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే, సాగర్‌కు ఇటీవల భారీగా వరద వచ్చింది. దాంతో ఒక్కసారిగా పంప్‌హౌస్ రెండో టన్నెల్ నుంచి భారీగా నీరు రావడంతో ముందు భాగంలో నిర్మాణంలో ఉన్న గేటుతోపాటు రిటైనింగ్ వాల్‌లోని ప్యానెల్ కొట్టుకుపోయింది. అలాగే, పంప్‌హౌస్ అంతా నీటితో నిండింది. ఈ ఘటన జరిగిన సమయంలో కార్మికులు లేకపోవడంతో ప్రమాదం తప్పినట్లయ్యింది.

# నేడు సీతారామకు ప్రారంభోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

చేయనున్నారు. మూడో విడతగా లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు రుణమాఫీ నిధులను వైరాలో సీఎం విడుదల చేసున్నారు. దాదాపు 14.45 లక్షల మందికి రుణమాఫీ అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రుణమాఫీకి అర్హులైన ఖాతాలను మొత్తంగా 32.50 లక్షలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు బడ్జెట్‌లో నిధులను కేటాయించింది. జులై 18న తొలి విడుతగా 11,4,412 మంది రైతులకు రూ.6034.97 కోట్ల నిధులను విడుదల చేసింది. తొలివిడతలో లక్ష వరకు రుణాలను ఏకకాలంలో మాఫీ అయ్యాయి. అలాగే జూలై 30 అసెంబ్లీ ప్రాంగణంలో రెండో విడత రుణమాఫీ నిధులను సర్కార్ విడుదల చేసింది. రెండో విడతలో లక్ష నుంచి లక్షన్నర వరకు ఉన్న రుణాలను మాఫీ చేసింది. 6,40,823 మంది రైతుల ఖాతాల్లో రూ.6190.01 కోట్లు జమ అయ్యాయి. అలాగే మూడో విడతలో లక్షన్నర నుంచి రెండున్నర లక్షల వరకు రుణాలను సర్కార్ మాఫీ చేయనుంది. ఈక్రమంలో సిఎం రేవంత్ పర్యటనకు భారీగా ఏర్పాట్లు చేశారు.



# కోల్‌కతాలో మహిళ వైద్యురాలి హత్యాచారంపై గాంధీ ఆసుపత్రిలో నిరసన చేపట్టిన డాక్టర్లకు సంఘీభావం ప్రకటించిన మంత్రి సీతక్క...

**హైదరాబాద్,ఆగస్టు14(పిసిడబ్ల్యూ న్యూస్):** కోల్కతా ఘటన దిగ్భ్రాంతికి గురిచేసిందిమహిళలపై అఘాయిత్యాలు నిలువరిoచాలి మహిళా దేవతతో సమానంఇప్పుడిప్పుడే మహిళలు బయటకి వస్తున్నారుఇలాంటి ఘటనలు మహిళలను మధ్య యుగాలకు తీసుకు వెళ్తుందికలకత్తా లో వైద్యురాలిపై హత్యాచారం హేయం వైద్యులకు అండగా మేము నిలబడతాము తరగతి గదుల నుంచి మహిళలను గౌరవించాలి అని నేర్పిస్తాం తప్పు చేసిన వారు ఎవరైనా ఉపేక్షించకూడదుమహిళా రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత మహిళా



భద్రత పై ప్రతి ఒక్కరి ఆలోచన మారాలి.. అందుకోసం కృషి చేస్తాం.డ్రగ్స్ నియంత్రణకు మా ప్రభుత్వం కట్టుబడింది అలాగే మహిళా భద్రత పై కూడా పూర్తి స్థాయిలో కృషి చేస్తాం కఠినమైన చట్టాలను అమలు చేయడంతో పాటు ఇలాంటివి జరగ కుండా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తాం సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి మహిళా భద్రతకు కృషి చేస్తాంవైద్యుల భద్రత మనందరి బాధ్యత బాధితుల కుటుంబాలకు అన్నిరకాలుగా న్యాయం జరగాలిపని ప్రదేశాల్లో భద్రత చాలా ముఖ్యం.ప్రభుత్వాలు కృషి చేయాలి.

# హైదరాబాద్ చేరుకున్న సిఎం రేవంత్ బృందం

(మొదటి పేజీ తరువాయి)

11న దక్షిణ కొరియా లోని సియోల్ కి చేరుకున్నారు. దక్షిణ కొరియాలో రెండ్రోజుల పాటు రేవంత్ రెడ్డి పర్యటించారు. పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా, దక్షిణ కొరియాలో పర్యటించారు. అక్కడ పలు కంపెనీలతో ఎంవోయూలు చేసుకున్నారు. అందులో భాగంగా కాగ్నిజెంట్‌తో చేసుకున్న ఒప్పందం మేరకు.. వచ్చి రాగానే కోకాపేటలో కొత్త క్యాంపస్‌కి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ నెల 5న తెలంగాణ సర్కార్‌తో కాగ్నిజెంట్ సంస్థ అమెరికాలో ఎంవోయూ చేసుకుంది. ఆ మేరకు 10 రోజుల్లోనే విస్తరణకు శ్రీకారం చుట్టారు. అమెరికా వేదికగా తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ 4.0 సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులకు భారీ స్పందన వచ్చింది. తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా అమెరికా లోని పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్షించారు. పర్యటనలో భాగంగా 50కి పైగా సమావేశాలు, 3 రౌండ్ టేబుల్ మీటింగ్‌లు నిర్వహించి పలు కంపెనీలను క్షేత్ర స్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ రంగాల్లో పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ పర్యటనలో 31 వేల 532 కోట్ల రూపాయల పెట్టుబడుల కోసం 19 కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. దీంతో, రాష్ట్రంలో 30 వేల 750 కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. దక్షిణ కొరియాలో పలువురు పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. కొరియా బ్యూటీ ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. శాంసంగ్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, జీఎస్ కాల్టెక్స్, సెల్ ట్రయాన్ కంపెనీ ప్రతినిధుల తోనూ సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. హన్ రివర్ ప్రాజెక్టును సందర్శించి సియోల్ డిప్యూటీ మేయర్ తో భేటీ అయ్యారు. శామ్‌సంగ్ హెల్త్ కేర్ యూనిట్‌తో సమావేశమై చర్చలు జరిపారు. అలాగే కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి బృందం సందర్శించింది. కాల్ టెక్స్ కంపెనీ ప్రతినిధులతో పెట్టుబడులపై చర్చలు జరిపింది. ఇప్పటికే వరంగల్ టెక్స్‌టైల్స్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ సానుకూలంగా స్పందించింది.

# ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియర్

- హైకోర్టు తీర్పుపై స్టే విధించిన సుప్రీం
- నియామకాన్ని అడ్డుకోలేమన్న సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ,ఆగస్టు14(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియరైంది. ఇప్పటికే కోదండరాం, అమీర్ అలీఖాన్ లను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయాలని రాష్ట్ర కేబినెట్ గవర్నర్ కు సిఫార్స్ చేసింది. ఐతే కొత్త నియామకాలపై స్టే విధించాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీం కోర్టుకు వెళ్లారు. దీంతో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బుధవారం సుప్రీం స్టే ఇచ్చింది. మరోవైపు కొత్త నియామకాలను చేపట్టకుండా ఆపాలన్న పిటిషనర్ల కోరికను సుప్రీం తిరస్కరించింది. గవర్నర్, ప్రభుత్వ హక్కులను హరించినట్లే అవుతుందని తెలిపింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని వ్యాఖ్యానించింది. ఎమ్మెల్సీల నియామకంపై గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించిండంతో కొత్త వారికి లైన్ క్లీయర్ అయ్యింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు స్టే అమల్లో ఉంటుందని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. తమ నియామకాన్ని పక్కన పెట్టి కొత్తగా ఎమ్మెల్సీలను గవర్నర్ కోటాలో ఎంపిక చేయడాన్ని సవాలు చేస్తూ భారాస నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. కొత్తగా ఎమ్మెల్సీలను నియమించకుండా స్టే విధించాలని పిటిషనర్లు కోరగా.. ధర్మాసనం నిరాకరించింది. కొత్త ఎమ్మెల్సీల నియామకాన్ని అడ్డుకుంటే గవర్నర్, ప్రభుత్వ హక్కులు హరించినట్లు అవుతుందని వ్యాఖ్యానించింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని పేర్కొంది. అనంతరం పిటిషన్‌పై విచారణను ధర్మాసనం నాలుగు వారాల పాటు వాయిదా వేసింది. ప్రతివాదులుగా ఉన్న గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరలే ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

# కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి గృహ జ్యోతి పథకం వర్తింప చేయండి : భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి త్రిసభ్య కమిటీ వేయాలని సూచించారు. విద్యుత్ ఉత్పత్తి రంగ సంస్థల్లో ఏర్పడే సాంకేతిక సమస్యలను ఈ కమిటీ క్షేత్రస్థాయికి వెళ్లి అధ్యయనం చేసి పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి నివేదిక ఇవ్వాలని చెప్పారు. వారిచ్చిన నివేదిక ఆధారంగా జెన్ కో సీఎండీ నిర్ణయం తీసుకుని విద్యుత్తు ఉత్పత్తికి అంతరాయం రాకుండా చూడాల్సిందిగా ఆదేశించారు.భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్ –1లో జనరేటర్ ట్రాన్స్ ఫార్మార్ మరమ్మతులు చేయాలా? లేక కొత్తది కొనుగోలు చేయాలా? అనే అంశాన్ని టెక్నికల్ కమిటీకి పరిశీలిస్తోందని తెలిపారు. డిసెంబర్ 2023కు ముందు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల అమలుకు సంబంధించి తప్పనిసరిగా ఈ ప్రభుత్వానికి నివేదించాలని ఈ సందర్భంగా అధికారులకు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. నిర్ణయాలను అమలు చేసే సమయంలో సీఎండీలు తప్పనిసరిగా ఎనర్జీ సెక్రెటరీని సంప్రదించాలని సూచించారు. జల విద్యుత్ కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు ఎదురైతేవెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఇందులో ఎలాంటి ఆలసత్వం వహించవద్దని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం గురించి ఆరా తీశారు. గృహజ్యోతి పథకానికి అర్హులై ఉండి గతంలో దరఖాస్తు చేసుకోని వారికి తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించి గృహ జ్యోతి పథకాన్ని వారికి వర్తింప చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో 227 సబ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రక్రియ మొదలైందని చెప్పారు. అందులో 113 సబ్ స్టేషన్లకు స్థల సమస్య లేదని మిగతా వాటికి స్థలాలు కలెక్టర్లు కేటాయించాల్సి ఉందని చెప్పారు.కాళేశ్వరం, ఇతర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్ని మెగావాట్ల విద్యుత్ ను ఉపయోగిస్తున్నారు? అందుకు ఎంత మేర ఖర్చు అవుతోందో మొత్తం వివరాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు స్పష్టంగా చెప్పారు. ఈ సమస్య సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న పల్లెలు, పట్టణాలు

- కాంగ్రెస్ పాలనలో పారిశుద్ధ్యం కొరవడింది
- నిధులు విడుదల లేక నీరసించిన గ్రామాలు
- మాజీమంత్రి కెటిఆర్ ఘాటు విమర్శలు

**హైదరాబాద్,ఆగస్టు14(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పాలనలో.. పల్లెలు, పట్టణాలు కంపు కొడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఓవైపు తెలంగాణ పల్లెల్లో పాలన పూర్తిగా పడకేసింది.. మరోవైపు పట్టణాల్లో పరిస్థితి అధ్వాన్నంగా మారింది.. ప్రజా పాలన అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. అటు కేంద్రం నుంచి, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో పంచాయతీలు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్నాయి. పాత పనులకు ఎనిమిది నెలలైనా బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకు పోయిన తాజా మాజీ సర్పంచ్‌ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పారిశుధ్యం, డ్రైనేజీ నిర్వహణ అధ్వాన్నంగా మారడంతో.. ప్లలెల్లో ప్రజల జీవనం దినదిన గండంలా మారింది. దోమల మందుకు కూడా నిధులు లేకపోవడంతో పంచాయతీల్లో డెంగ్యూ, మలేరియా విజృంభిస్తున్నాయి. పంచాయతీలకు నిధులివ్వకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా.. మీ ప్రజాపాలన అంటే.. ?? అని కేటీఆర్ నిలదీశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి నెలా పంచాయితీలకు ఠంచన్‌గా రూ.275 కోట్లు విడుదల చేశాం. నేడు.. పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడిగిన పాపానికి 1800 మాజీ సర్పంచ్‌లపై నిర్బంధాలు.. అక్రమ అరెస్టులు. 15వ ఆర్థిక సంఘం నుంచి అందిన రూ.500 కోట్ల నిధులను గ్రామపంచాయతీలకు ఇంకెప్పుడు ఇస్తారు..? ఉపాధి హామీ పథకం, హెల్త్ మిషన్ నుంచి వచ్చిన రూ.2100 కోట్ల కేంద్ర నిధులను ఎందుకు దారి మళ్లించారు.. 12,769 పంచాయితీల్లో పేరుకుపోయిన విద్యుత్ బకాయిలే రూ.4305 కోట్లని అంచనా. వాటి పరిస్థితి ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. దేశానికే పట్టుగొమ్మలుగా భావించే పల్లెలపై కాంగ్రెస్ పాలనలో ఎందుకింత నిర్లక్ష్యం.. కాంగ్రెస్ పాలనలో.. ప్లలెల్లో పాలన పూర్తిగా పడకేస్తే.. ఇక పట్టణాలు పెను సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రేటర్ తోపాటు.. రాష్ట్రంలోని 12 కార్పొరేషన్లు, 129 మున్సిపాలిటీల్లో కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి. రాష్ట్ర బ్జడెట్ లో జీహెచ్ఎంసీకి అరకొర నిధులు కేటాయించడంతో.. మహానగరంలో అభివృద్ధి పనులు పూర్తిగా మూలనపడిన మాట వాస్తవం కాదా.. కాంగ్రెస్ చెప్పుకునే ప్రజాపాలనలో.. పల్లె ప్రగతికి పాతరేసి.. పట్టణ ప్రగతిని అడ్రస్ లేకుండా చేసిన మాట నిజం కాదా.. అని కేటీఆర్ అడిగారు. ÷ఎన్సిపాలిటీల్లో పెండింగ్ పనులకు మోక్షం లేదు.. కొత్త పనులకు ప్రణాళిక లేదు. నిధులు లేక పూర్తిగా నీరసించిన మున్సిపాలిటీల్లో కనీసం అత్యవసర మరమ్మత్తులకు కూడా పైసలు లేకపోవడం దుర్మార్గం కాదా..? వర్షాకాలంలో అధ్వాన్నంగా మారిన రోడ్లతో ప్రతినిత్యం అవస్థలు పడుతున్న ప్రజలకు ఏం సమాధానం చెబుతారు..? మున్సిపాలిటీల్లో రూ.1200 కోట్లకుపైగా ఉన్న పెండింగ్ బిల్లులను ఇంకెప్పుడు విడుదల చేస్తారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా పర్యవేక్షిస్తున్న మున్సిపల్ శాఖకే ఈస్థాయిలో నిధుల కొరత ఉంటే.. ఇక ఇతర శాఖల దుస్థితి ఏమిటి..? అని కేటీఆర్ మండిపడ్డారు. ఆగస్టు 15 లోపు బకాయిలు చెల్లించకపోతే ఆందోళనకు సిద్ధమవుతున్న మున్సిపల్ కాంట్రాక్టర్ల కష్టాలను తీర్చే తీరిక ఈ ప్రభుత్వానికి ఉందా..? కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి నుంచి పురపాలక శాఖను ఇప్పటికైనా గ్టటెక్కించే ధైర్యం ఉందా..? మున్సిపాలిటీల్లో దెబ్బతిన్న రోడ్లు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీల మరమ్మత్తులను యుద్ధప్రాతిపదికన చేపట్టే ఆలోచన ఉందా..? బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు పచ్చగా కళకళలాడిన ప్లలెలు, ప్రగతిపథంలో దూసుకుపోయిన పట్టణాలు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంక్షోభంలో కొట్టుమిట్టాడటం మీ అసమర్థతకు, పాలనా వైఫల్యాలకు నిలువెత్తు నిదర్శనం.. మీ చేతకానితనాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోందనే విషయాన్ని మరిచిపోకండి అని కేటీఆర్ పేర్కొన్నారు.



# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

**- మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**




**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** సమాజానికి పెను సవాల్ గా మారిన, ప్లాస్టిక్ ను విడనాడి, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటుపడతామని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారం అన్నమనేని మేఘాన్ష్ రావు జ్ఞాపకార్థం హంటర్ రోడ్ లోని ఏకశిలా వృద్ధాశ్రమంలో అభిషేక్ ఆధ్వర్యంలో వృద్ధులకు వస్తువుల పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేఘాన్ష్ రావు, అభిషేక్ ప్రతీ సంవత్సరం వందల సంఖ్యలో మొక్కలు నాటేవారని అన్నారు. పర్యావరణాన్ని రక్షించడానికి ప్రతీ ఒక్కరు పాటుపడాలని కోరారు. ప్లాస్టిక్ వస్తువులను పూర్తి వాడొద్దని పిలుపునిచ్చారు. సమాజానికి ప్లాస్టిక్ పెను సవాలుగా మారనుందని, కలిసి కట్టుగా ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో పులి రజినీకాంత్, కార్పొరేటర్ సోదా కిరణ్, నాయకులు జోరిక రమేష్, కోటేశ్వర్ రావు, మూర్తజా, బుద్దె వెంకన్న, రఘు, ప్రణయ్, రాకేష్ యాదవ్, స్నేహిత్ తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోని పరకాల

- పట్టణాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి






**పరకాల, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాల పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ అధ్యక్షతన పలు అభివృద్ధి పనుల పై నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనులపై నిర్లక్ష్యంగా వ్యవహరించరాదాని హెచ్చరించారు.అదేవిధంగా వర్షాలతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల పురోగతి గురించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు.మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనుల వారీగా వాటి పురోగతి, తదితర వివరాలతో ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. మున్సిపాలిటీలో పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు.వర్షాల కాలం దృష్టిలో పెట్టుకుని ఎలాంటి అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున డ్రైనేజీ డ్రైనేజీలను విధిగా శుభ్రం చేసి దోమలు నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# నిర్ణీత గడువులోగా కాళోజీ కళాక్షేత్రం పనులు పూర్తి చేయాలి

- హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాళోజీ కళాక్షేత్రం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ బాల సముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను కలెక్టర్ జి డబ్ల్యు ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు జరుగుతున్న కాళోజి కళాక్షేత్రంలోని పెయింటింగ్స్, టైల్స్, ఎలక్ట్రికల్, ప్లంబర్, ఫ్యాబ్రికేషన్, లాన్ తదితర పనులను కలెక్టర్ పరిశీలించి వాటికి సంబంధించిన పనుల పురోగతి వివరాలను అధికారులను, నిర్మాణ సంస్థల ప్రతినిధులను అడిగి తెలుసుకుని సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నిర్మాణ పనుల త్వరతగతిన పూర్తి చేయాలనీ కూలీల సంఖ్యను పెంచి పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ భీమ్రావు, కు డా పిఓ అజిత్ రెడ్డి సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి పథకం అభినందనీయం

- జిల్లా ఎస్సీ వెల్ఫేర్ ఇంచార్జ్ ఆఫీసర్ రామ్ రెడ్డి




**హనుమకొండ, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సీ ఎస్టీ విద్యార్థినులకు కెనరా బ్యాంకు వారు విద్యా జ్యోతి పథకం ద్వారా ఉపకార వేతనాలు అందించడం అభినందనీయమని జిల్లా ఎస్సీ వెల్ఫేర్ ఇంచార్జ్ అధికారి జి రామ్ రెడ్డి అన్నారు. బుధవారం సుబేదారిలోని కెనరా బ్యాంక్ రీజినల్ కార్యాలయంలో విద్యా జ్యోతి ఉపకార వేతనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాంరెడ్డి మాట్లాడుతూ సీఎస్ఆర్ ప్రాజెక్టులో భాగంగా కెనరా బ్యాంకు చేపట్టిన విద్యాజ్యోతి పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి దోహదపడుతుందన్నారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థునులతో పాటు బీసీ కులాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు కూడా ఈ స్కాలర్షిప్ వర్తింపజేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి పథకం ద్వారా అందిస్తున్న ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థినులకు సూచించారు. కెనరా బ్యాంకు డివిజనల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కెనరా బ్యాంక్ చైర్మన్ సత్యనారాయణ రాజు చిన్నప్పుడు తాను అనుభవించిన పేదరికాన్ని దృష్టిలో పెట్టుకొని తన లాగే పేద విద్యార్థులు బాద పడకూడదని, చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సీ ఎస్టీ విద్యార్థినిలకు స్కాలర్షిప్ అందించాలనే ఉద్దేశంతో విద్యా జ్యోతి పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ స్కీం ద్వారా ఐదో తరగతి నుంచి ఏడు వరకు 3000 స్కాలర్షిప్, అదేవిధంగా ఎనిమిది నుంచి పది వరకు చదువుతున్న విద్యార్థినిలకు 5 వేలు స్కాలర్షిప్ అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం 42 మంది విద్యార్థినిలకు ఉపకార వేతనాలను అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ సంజీవ్ కుమార్, అభినవ్ గుప్త, రవి, బ్యాంక్ సిబ్బంది, విద్యార్థినులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గౌడ ముద్దుబిడ్డ తాళ్ల పెల్లి నాగరాజ్‌ను అభినందించిన ఇంతేజర్ గాంజ్ పోలీస్ బృందం





**సంగెం, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ నుంచి ఈస్ట్ కోస్ట్ రైలు వరంగల్ కు వస్తున్న క్రమంలో ఒక భోగిలో ప్రయాణం చేస్తున్నా హనుమకొండ వాస్తవ్యులు అమరేందర్ రెడ్డి వన్ ప్లస్ మొబైల్ 25000 రూ విలువచేసే మొబైల్ రైలు దిగుతున్న క్రమంలో పడిపోవడం జరిగినది. అదే భోగిలో ప్రయాణం చేస్తున్న వరంగల్ జిల్లా సంగెం మండలం మొంద్రాయి గ్రామానికి చెందిన గౌడ కుల ముద్దుబిడ్డ పోలీస్ శాఖలోనే ముఖ్యమైన డిపార్ట్మెంట్ ఇంటలిజెన్స్ పోలీస్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న తాళ్ల పెల్లి నాగరాజ్ రైలు దిగుతున్న సమయంలో అతనికి మొబైల్ కనబడినది అతను వెంటనే ఆ మొబైల్ ను తన వద్ద ఉంచుకోగా మొబైల్ పోగొట్టుకున్న అమరేందర్ రెడ్డి ఆ నెంబర్ కాల్ చేయగా అతనితో మాట్లాడి వరంగల్ ఇంతే జార్ గాంజ్ పోలీస్ స్టేషన్ కు అమరేందర్ రెడ్డిని రమ్మని చెప్పగా పోలీస్ స్టేషన్ పరిధిలో నాగరాజు అతనికి మొబైల్ ఇవ్వడం జరిగినది.పోలీస్ స్టేషన్ కు వచ్చి మొబైల్ ఇచ్చిన తాళ్ల పెల్లి నాగరాజును పోలీస్ ఉన్నత అధికారులు, గ్రామ ప్రజలు అతను చేసిన మంచి పనికి కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించినారు.

# హర్ ఘర్ తిరంగా జాతీయ జెండాల పంపిణీ

- బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్



**గీసుగొండ, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** గీసుకొండ మండలం, గ్రేటర్ వరంగల్ 15 వ డివిజన్ మొగిలిచర్లలో బిజెపి డివిజన్ అధ్యక్షులు బిల్లా రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా 15 వ డివిజన్ మొగిలిచెర్ల, పోతరాజు పల్లి, గొర్రె కుంట, రెడ్డిపాలెం లో జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ విచ్చేసి మాట్లాడుతూ భారతదేశము నా మాతృభూమి భారతీయులందరూ నా సహోదరులు అనే ఆలోచన,భావన భారతదేశంలోని ప్రజలందరికీ రావాలని అన్నారు. నా దేశము బాగుండాలి, నా దేశం నాకు ఏమిచ్చింది కాదు ముఖ్యం నా దేశానికి నేను ఏమి ఇచ్చాను, ఏమి చేశాను అనేది ముఖ్యమని అన్నారు. జాతీయభావంతో ప్రజలు, కార్యకర్తలు విధిగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాలు ఎగురవేయాలని అన్నారు. భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి కొన్ని నెలల ముందు రైతుల ఉద్యమం ముసుకులో ఎవరు చేయించారో ప్రతి ఒక్కరికి తెలుసునని అన్నారు. మీరు ఏది చేసినా ప్రజలు అన్ని గ్రహిస్తున్నారని ప్రతిపక్షం పై నిప్పులు చెరిగారు.ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చ జిల్లా కార్యదర్శి ఆడేపు రమేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల ప్రభాకర్, డివిజన్ నాయకులు నరిసెట్టి చంద్రమౌళి, లెంకలపల్లి స్వామి, అవినాష్,రమేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ నమతా బాజీ రామకృష్ణ, భూత్ అధ్యక్షులు, చెట్టు కేంద్ర ఇన్చార్జులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవేదిక జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు నల్ల అనురాధ నియామకం



**హనుమకొండ, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):**సామాజిక మహిళా న్యాయ వేదిక హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షురాలు గా నల్ల అనురాధ ను నియమిస్తూ సామాజిక మహిళా న్యాయ వేదిక జిల్లా అధ్యక్షురాలు పబ్బ ఉమా రాజేందర్ గౌడ్ నియమాకపత్రము అందజేశారు. అనురాధ సామాజిక కార్యక్రమాలు చేస్తూ చురుకుగా పని చేస్తున్నారు. చురుకైన మహిళలు మహిళా చైతన్యానికి ఉపయోగ పడితారని భావించిన. ఉమా రాజేందర్ అనురాధకు జిల్లా ఉపాధ్యక్షురాలు గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఈ నియామకానికి సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి జోడుముంతల సుమలతకు అనురాధ కృతజ్ఞతలు తెలిపారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎంపీ డా. కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ని బుధవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు ఎంపీ డా. కడియం కావ్య పూల మొక్కను అందజేసారు. హనుమకొండ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, కేంద్రం నుండి రావాల్సిన నిధులతో పాటు జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్ తో ఈ సందర్భంగా ఎంపీ చర్చించారు.


# సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్)** : కలెక్టర్ ఆదేశాను సారం జిల్లాలో అన్ని ప్రైవేట్ ఆసుపత్రులకు ఈ క్రింది విషయాలను తెలియజేయనైనది వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువ నమోదు అయ్యే అవకాశం ఉన్నందువలన ప్రైవేట్ హాస్పిటల్స్ కు వచ్చే పేషెంట్స్ లో ప్లేటులెట్స్ తగ్గుతున్న వారి వివరాలను ఎప్పటికి అప్పుడు డిఎంహెచ్వో కార్యాలయానికి తెలియపర్చాలని, ఎన్ఎస్ఐ ఏజీ పాజిటివ్ వచ్చిన ప్రతి కేసును డెంగీగా నిర్ధారించకుండా నిర్ధారణ కోసం ఎలిసా టెస్ట్ నిమిత్తం ఎంజీఎం కు పంపించాలి. ప్రతి హాస్పిటల్ లో అందించే సేవలు బెడ్ చార్జీలు ఇతర సేవల కోసం అయ్యే ధరల పట్టికను తప్పనిసరిగా అందరికి కనిపించే విదంగా ప్రదర్శించాలని ఇంచార్జ్ డిఎంహెచ్వో డాక్టర్ కే.లలితా దేవి తెలియజేశారు.

# కుంభం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**నర్సింహులపేట,ఆగస్టు 14(పిసిడబ్ల్యూ న్యూస్)** నర్సింహులపేటలోని వంతడపల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుంభం సుదీర్ రెడ్డి తండ్రి విశ్రాంత ఉపాధ్యాయుడు భద్రారెడ్డి అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.ఆపద సమయంలో అండగా ఉంటామని అన్నారు.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్,మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కాలసాని దామోదర్ రెడ్డి,జయపురం నెలకుర్తి సత్తిరెడ్డి ,నర్సింహులపేట పట్టణ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్, కొమ్మలమంచ పార్టీ అధ్యక్షుడు రామన్న పటేల్, జయపురం గ్రామ మాజీ సర్పంచ్ మందుల యాకన్న,కసిరెడ్డి లింగారెడ్డి తదితరులు ఉన్నారు.



## హర్ ఘర్ తిరంగా అభియాన్..





వీణవంక, ఆగస్టు14(పిసిడబ్ల్యూ న్యూస్): వీణవంకలో తిరంగా ర్యాలీ బిజెపి మండల శాఖ అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థులు స్కూల్ విద్యార్థులు జాతీయవాదులు యువకులు దేశభక్తులు అందరూ కలిసి నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యాసాగర్ రెడ్డి పుప్పాల రఘు జిల్లా కార్యదర్శి నరసింహారాజు అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి సీనియర్ లీడర్లు కార్యకర్తలుయువకులు తదితరులు పాల్గొన్నారు.

## లెమన్ రైస్‌లో గాజు ముక్క రావడంతో గొడవ




**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని రాజీవ్ చౌక్ వద్ద గల సిరి హెూటల్ లో ఒక కస్టమర్ కు లెమన్ రైసులో చేతికి తొడిగే గాజు ముక్క రావడంతో, హెూటల్ యజమానిని అడగగా సరైన సమాధానం చెప్పకపోవడంతో కస్టమర్ గొడవ చేయడం జరిగిందీ, దీని వల్ల హెూటల్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది, మరియు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది, హెూటల్ చుట్టూ జనం గుమ్మి గూడడంతో, హెూటల్ యొక్క యజమాని తన యొక్క తప్పును అంగీకరించి, కస్టమర్ కు క్షమాపణ చెప్పటంతో కస్టమర్ గొడవను ఆపివేయడం జరిగింది.

## ఘనంగా మొబైల్ షాప్ వార్షికోత్సవం




**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని ఇందిరా చౌక్ వద్ద గల సుల్తాన్ మొబైల్స్ షాప్ యజమాని తన యొక్క మొబైల్ షాప్ మొదటి వార్షికోత్సవాన్నీ ఘనంగా నిర్వహించడం జరిగింది, తన యొక్క మొబైల్ షాప్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా హరిస్ అల్పా అహారాన్ని తినిపించడం జరిగింది, షాపు యజమాని మాట్లాడుతూ మొబైల్ షాపు తెరిచి మొదటి సంవత్సరం పూర్తి కావడం సంతోషకరమని తెలిపారు, ఇందులో సహాయపడిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

## ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిరుపేదల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు దళారులు నిరుపేదల నుండి తక్కువ ధరకు సేకరిస్తూ రహస్య ప్రాంతాలలో దాచి ఉంచటం పరిపాటిగా మారింది. తోరూర్ పట్టణంలో గతంలో కూడా రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సందర్భాలు ఉన్నప్పటికీ కూడా దళారులు మాత్రం వారి దందాను మానుకోవటం లేదు. పట్టణంలోని అంబేద్కర్ థియేటర్ సమీపంలో ఒకరి ఇంట్లో 65 బ్యాగులు రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచిన విషయం తెలుసుకొని తొర్రూర్ పోలీసులు రేషన్ బియ్యం పట్టుకుని సీజ్ చేశారు.



# ఎందుకిలా? పుస్తకావిష్కరణ

**• అభివ్యక్తిలో కొత్తదనం ఉమాపతి కవిత్వం: డా.నలిమెల భాస్కర్**



**కరీంనగర్, ఆగస్టు14 (పిసిడబ్ల్యూ న్యూస్):** విషయాన్ని ఉన్నదున్నట్లుగా చెపితే కవిత్వమనిపించుకోదు.అంశం ఏదైనా అభివ్యక్తిలో కొత్తదనం ఉండాలి.వైవిధ్యమైన కవిత్వాన్ని అందించిన గంప ఉమాపతి ఎందుకిలా కవితా సంపుటిలోని కవితల్లో వైవిధ్యమైన అభివ్యక్తి ఉందని బహుభాషావేత్త,కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డా.నలిమెల భాస్కర్ అన్నారు. భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆగస్టు 14, బుధవారం రోజున వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన గంప ఉమాపతి రాసిన ఎందుకిలా కవితా సంపుటిని డా. నలిమెల భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శీర్షికలను ఎన్నుకోవడంలో ఉమాపతి కొత్త ఆలోచనా సరళికి నాందీ పలికారన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ కవి రచయిత విమర్శకులు దాస్యం సేనాధిపతి మాట్లాడుతూ ఉమాపతి తన అంతరంగంలో కదలాడే ఊహలకు,ఆలోచనలకు అక్షర రెక్కలు తొడిగారని అన్నారు.ప్రముఖ చారిత్రిక పరిశోధకులు డా.మచ్చ హరిదాసు మాట్లాడుతూ సార్వజనీనమైన విషయాలను కవిత్వీకరించిన కవి ఉమాపతి అభినందనీయులని అన్నారు.

## కృష్ణవేణి విద్యాసంస్థలపై ఏసీబీ తనిఖీ చేయాలి





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఆగస్టు 14(పిసిడబ్ల్యూ న్యూస్):** డిఆర్‌డిఏ ద్వారా అడ్మిషన్ పొందిన విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ బుక్ ,ఏటీఎం కార్డులు యాజమాన్యం దగ్గరే ఎందుకు దాచుకుంటున్నారని ప్రైవేట్ హాస్టల్స్ నిర్వహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారని అనుమతి లేకుండా నడుపుతున్న కృష్ణవేణి విద్యాసంస్థల ప్రవేట్ హాస్టల్స్ ని మూసివేయాలని, కృష్ణవేణి విద్యాసంస్థల అక్రమాలపై ఇంటర్మీడియట్ నోడల్ అధికారిని కలిసిన పి డి యస్ యూ నాయకులు. ఈ సందర్భంగా పిడిఎస్యు నాయకులు ఏజెన్సీలో అక్రమ పద్ధతుల్లో విద్యార్థుల ను మోసం చేస్తున్న కృష్ణవేణి విద్యాసంస్థలపై ఏసీబీ దాడులు నిర్వహించాలని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, జిల్లా నాయకులు మునిగల శివప్రశాంత్ అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కృష్ణవేణి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పి డి యస్ యూ నాయకత్వం మంగళవారం ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణవేణి విద్యాసంస్థ యాజమాన్యం ఆదివాసీ గిరిజన ఇతర పేద విద్యార్థులను మాయ చేస్తున్నారని డి ఆర్ డి ఏ ద్వారా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ప్రభుత్వం నేరుగా తమ అకౌంట్లో వేసే ఆర్టీఎఫ్ ను విద్యార్థులకు ఇవ్వకుండా బ్యాంక్ అకౌంట్ ఎటిఎంలను తమ వద్ద ఉంచుకొని ఫీజులను కాజేస్తున్నారని దీనిపై సమగ్ర విచారణ జంపాలని ఈ విద్యాసంస్థ పై ఏసీబీ దాడులు నిర్వహించాలని వారు అన్నారు. ఎటువంటి అనుమతి లేకుండా ప్రైవేట్ హాస్టల్స్ ని ఏర్పాటు చేసి హాస్టల్లో ఉండి చదువుకునే విద్యార్థుల వద్ద పెద్ద మొత్తంలో ఫీజులు దండుకొని కనీస పోషకాహారాలు అందించకుండా విద్యార్థులను బలహీనపరిచే విధంగా నాణ్యతలేని ఆహారాన్ని పెడుతూ విద్యార్థులను మానసికంగా కృంగదీస్తున్నారని అనేకమంది విద్యార్థులు బయటకు చెప్పుకోలేక మానసికంగా ఆవేదన చెందుతున్నారని తెలిపారు. లక్షల్లో ఫీజులు తీసుకొని ప్రైవేట్ హాస్టల్స్ నడుపుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారమే మెనూ అందించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అక్కమ్మ పద్ధతుల్లో కృష్ణవేణి యాజమాన్యం నడిపిస్తున్న ప్రైవేటు హాస్టల్స్ ని మూసివేయాలని అన్నారు. ఆగస్టు 20వ తారీకు వరకు ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ క్లోజ్ అవుతున్నాయని కృష్ణవేణి విద్యా సంస్థలో అడ్మిషన్ అయి అధ్యాపకులు చెప్పే పాఠాలు అర్థం కాకుండా అక్కడే ఉండి చదవలేని విద్యార్థులకు, హాస్టల్లో ఉండలేని విద్యార్థులకు విద్యాహక్కు చట్టం ప్రకారం ఎటువంటి ఫీజులు ఆశించకుండా టీసీలు మంజూరు చేయాలని అలాకాకుండా తమ ఇష్టానుసారంగా 30 నుండి 40 వేల రూపాయలు ఫీజులు డిమాండ్ చేసి విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను వేధింపులకు గురి చేస్తే ఇంటర్మీడియట్ జిల్లా అధికారులు స్పందించి కృష్ణవేణి విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ నాయకులు బాలాజీ పాల్గొన్నారు.

# అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి అండగా ఉంటా...

**• బాధిత కుటుంబాలకు భరోసా సీఎంఆర్ఎఫ్ చెక్కులు: కౌశిక్...**





**హుజురాబాద్, ఆగస్టు14(పిసిడబ్లూ న్యూస్):** నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఎదురైన వారికి అండగా ఉండేందుకు సిద్ధంగా ఉన్నానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండలంలోని మామిడాలపల్లి, ఇప్పలపల్లి, చల్లూర్, కల్ నర్సింగాపూర్, వల్బాపూర్, కనగర్తి, బేతిగల్, కిష్టంపేట లక్ష్మక్కపల్లి గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడారు. వివిధ కారణాలు వల్ల అనారోగ్యంతో చికిత్స పొందిన బాదిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా కొంత భరోసాగా ఉంటుందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న వారందరికి ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రులతో సంబంధం లేకుండా ఎక్కడైనా సరే పూర్తిస్థాయిలో ఉచిత వైద్యాన్ని అందిస్తే బాగుంటుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా ఎల్లప్పుడు ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఎమ్మెల్యే దంపతులు శాలిని కౌశిక్ రెడ్డిలు స్వయంగా గడపగడపకు తిరుగుతూ చెక్కుల పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్, ఎంపీపీ రేణుక, తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ లు ,మాజీ సర్పంచులు ఎంపీటీసీలతో పాటు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎవరి మతం వాళ్లకు గొప్పది

**• మైనార్టీలను కించపరిచడం పద్ధతికాదు, భావ్యం కాదు**

**• వక్ఫ్ భూములపై ముసాయిదా బిల్లు రాజ్యాంగ విరుద్ధం**

**• మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా**

**• విలేకరుల సమావేశంలో షేక్ నబి**




**ఖమ్మం, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఎవరి మతం వాళ్లకు గొప్పది. మైనార్టీలను కావాలనే కొంతమంది పనిగట్టుకుని కించపరిచే విధంగా మాట్లాడడం పద్ధతికాదని మైనార్టీ మోర్చా నాయకుడిగా జీర్ణించుకోలేక మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నానని షేక్ నబి తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నబి మాట్లాడుతూ... భారతదేశం సర్వ మతాల కలయికని అని, మతాలు వేరైనా భిన్నత్వంలో ఏకత్వంగా సోదర భావం కలిగి జీవించాలని భారత రాజ్యాంగం తెలియజేస్తుందని అన్నారు. బిజెపి పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నన్న వక్ఫ్ భూముల ముసాయిదా బిల్లు ఇటు ముస్లింలకు, అటు రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. బీజేపీ కావాలనే కార్పొరేట్ సంస్థల వ్యక్తులకు వక్ఫ్ భూములను కట్టబెట్టేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. ముస్లింలపై బీజేపీలోని కొందరి నాయకుల దుశ్చర్యల వల్ల పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు నబి ప్రకటించారు.

## డిగ్రీ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**ఖమ్మం, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం లో డిగ్రీ విద్యార్థినులకు "కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, మైక్రో బయాలజీ"లలో బోధన కోసం పార్ట్ టైం ప్రాతిపదికన లెక్చరర్లుగా పనిచేయుటకు ఆసక్తిగల మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత పోస్ట్-గ్రాడ్యుయేషన్ లో 55 శాతం మార్కులు పొంది ఉండాలని చెప్పారు. పిహెచ్.డి, నెట్, సెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులకు సర్టిఫికెట్ కాపీలను జత చేసి ఈ నెల 16వ తేది సాయంత్రం 4 గంటలలోగా గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (ఎస్.బి.సి.ఇ విద్యాసంస్థల క్యాంపస్, కోదాడ క్రాస్ రోడ్ మద్దులపల్లి) ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందజేయాలని డాక్టర్ శర్మ తెలిపారు.స్క్రీనింగ్ టెస్ట్, డిమో ద్వారా ఉద్యోగ నియామకం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు డాక్టర్ సునీత లెక్చరర్ ను ఫోన్ నెంబర్ : 95154 35518 ను సంప్రదించవలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు.

# పార్కింగ్ లేకుండా సీఎంఆర్ షాపింగ్ మాల్ బిల్డింగ్‌కు ఎలా అనుమతులు ఇచ్చారు దీనిపై విచారణ చేయాలి




**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్‌లో ఉన్న సీఎంఆర్ షాపింగ్ మాల్ వద్ద నిరంతరం ట్రాఫిక్ సమస్య ఉంటుంది. షాపింగ్ మాల్ లో కనుగొలు దారులు రోడ్ల మీదనే బండ్లు పార్కింగ్ చేస్తున్నారు. అంత పెద్ద షాపింగ్ మాల్ కు పార్కింగ్ సౌకర్యం లేకుండా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎలా అనుమతులు ఇచ్చింది. రోడ్ల మీద పార్కింగ్ చేస్తుంటే ట్రాఫిక్ పోలీసులు ఏమి చేస్తున్నారు. చిన్న చిన్న షాప్ ల వద్ద ఏదో అవసరానికి ఆగితేనే ఫైన్ లు వేస్తున్న అధికారులు, ఇంత పెద్ద షాపింగ్ మాల్ వద్ద కనీసం జాడకైన కనపడటం లేదు, మరియు నిరంతరం ట్రాఫిక్ స్తంభించిన పట్టించుకోక పోవడం వల్ల వాహనదారులు నిస్పృహలైపోతున్నారు, చుట్టుపక్కల షాపుల ముందు వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల వారికి వచ్చే కస్టమర్లకు సమస్యలు రావడం వల్ల వారు కూడా అభ్యంతరం తెలుపుతున్నారు, సీఎంఆర్ షాపింగ్ మాల్ యొక్క యజమాని మీద చర్యలు తీసుకొని రోడ్డు మీద మరియు చుట్టూ పక్కల షాపులా వాహనాలను పార్కింగ్ చేయకుండా చేయగలరని కోరుతున్నారు.

## వ్యాపారులు నిబంధనలు పాటించాలి

**• జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి విజయ్ కుమార్**



**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** తూనికలు, కొలతల శాఖ నిబంధనలు, చట్టాలపై వినియోగదారులు వ్యాపారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి విజయకుమార్ తెలిపారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని ఎరువుల దుకాణాలు, ఇతర వ్యాపార సముదాయాల్లో తూనీకలు కొలతల శాఖ అధికారులు తనిఖీ నిర్వహించారు.నిబంధనలు అతిక్రమించిన వ్యాపారులకు జరిమానా విధించారు. పలువురుపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ....వ్యాపారులెవరైనా తూకం రాళ్లు, కాంటాలు అయితే రెండేళ్లకొకసారి, ఎలక్ట్రానిక్ కాంటాలు అయితే ఏడాదికి ఒకసారి కాంటాలు సరిచూసుకొని తూనికలు కొలతల శాఖ వారితో ముద్రలు వేయించుకోవాలని తెలిపారు.తనిఖీల్లో పట్టుబడితే జరిమానాలు విధించడంతోపాటు, కేసులు నమోదు చేస్తామని తెలిపారు. తూనీ కల యంత్రాలకు సీన్లు తప్పనిసరిగా ఉండాలని , లేని వాటిని వినియోగించి పట్టుపడితే చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారులు అధిక ధరలకు సరుకులు విక్రయించిన, తూకాల్లో తేడాలు ఉన్నట్లు వినియోగదారులు గుర్తించిన సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ఆహార పదార్థాల తయారీకి తప్పనిసరి అనుమతి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఐసి జిల్లా బాధ్యుడు వింజమూరి సుధాకర్ పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ దేవాలయం వరకు ఆటోలను అనుమతించండి

- దళిత రత్న డాక్టరేట్ అవార్డు గ్రహీత ఆల్ ఇండియా బేడ బుడగ జంగాల జాతీయ ప్రధాన కార్యదర్శి తూర్పాటి పాండు కోరుతున్నారు
- వృద్ధులు, వికలాంగుల అవస్థలను గమనించండి







**తోరూర్ ప్రతినిధి, ఆగస్టు 14 (పీసీడబ్ల్యు న్యూస్):** హిందూ దేవాలయాల్లో శ్రావణమాసంలో ఏ దేవాలయానికి వెళ్ళినా అనేకమంది భక్తులు దేవాలయాల్లో కనిపిస్తారు. ఏ పండుగ అయినా సంవత్సరానికి ఒకసారి మాత్రమే రావడంతో మొక్కులు తీర్చుకునేందుకు సుదూర ప్రాంతాలలో ఉన్న వారు ఎవరైనా సరే స్వగ్రామాలకు చేరుకుంటారు. ముత్యాలమ్మ దేవాలయంలో బోనాల పండుగ సాంప్రదాయ పద్ధతిలో గృహంలో దేవతకు పూజలు నిర్వహించి మహిళలందరూ మొక్కులు తీర్చుకునేందుకు బోనాలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా ముత్యాలమ్మ దేవాలయానికి చేరుకుంటారు. వారి వెంట కుటుంబ సభ్యులు కూడా దేవాలయానికి చేరుకొని వారి కోరికలను తీర్చుకుంటారు. దేవాలయానికి వచ్చే భక్తులలో వికలాంగులు వృద్ధులు తొర్రూర్ పట్టణానికి కిలోమీటర్ పైగా ఉన్న దేవాలయానికి వెళ్లాలంటే అనేక అవస్థలు పడుతూ దేవాలయానికి చేరుకున్నారని పాండు ఆవేదన వ్యక్తం చేశారు. ముత్యాలమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలలో కొంత మేరకు పార్కింగ్ స్థలం ఉన్నప్పటికీ పోలీసులు మాత్రం వారికేట్లను ఏర్పాటు చేసి ఏ ఒక్క వాహనాన్ని కూడా అనుమతించకపోవడం బోనాలతో వచ్చిన మహిళలకు రహదారి వెంట ప్రశాంతంగా నడిచి వెళ్లి అవకాశం ఏర్పడిందని మహిళలు పోలీసులు తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా వచ్చిన సీఐ జగదీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీసుల భారీ బందోబస్తులో కొందరు పోలీసులు వృద్ధులకు వికలాంగులకు విశ్రాంతి తీసుకుంటూ దేవాలయానికి వెళ్లి మొక్కులు తీర్చుకోవాలని కోరారు. సొంత గ్రామాలలో కూడా బోనాల పండుగ మొక్కులు ఉన్నప్పటికీ పోలీసులు బందోబస్తు నేపథ్యంపట్టణ శివారులో దేవాలయానికి వెళ్లే దారిలో బారికాట్లను ఏర్పాటు చేసిన పోలీసులపై కొందరు దురుసుగా ప్రవర్తించి అనుమతించాలని కోరినప్పటికీ పోలీసులు మాత్రం ఎవరికి కూడా అనుమతి లేదని వారి వాహనాలను ఇక్కడే నిలిపివేసి నడిచి వెళ్లాలని కోరారు. భక్తులతో కిటకిట లాడిన ముత్యాలమ్మ దేవాలయం దేవతా దర్శనం కోసం పోలీసులు తీసుకున్న నిర్ణయంపై బోనాలు సమర్పించుకునే మహిళలు పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎవరికి ఇబ్బంది కలగకుండా వరుస క్రమంలో దర్శనానికి ఏర్పాటుచేసిన ప్రముఖులు వచ్చినప్పటికీ వారికి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూశారని పేర్కొన్నారు.

# ప్రపంచంలో అంత్యంత విలువైనది విద్య మాత్రమే..

**- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముందుకు వస్తున్న క్రెడాయి వారికీ, దాతలకు ప్రత్యేక అభినందనలు - బాసీత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో దుస్తుల పంపిణిలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ ధనవంతులైన చదువుకున్న జ్ఞానీ ముందు చిన్నవారే, చదువుతో అన్ని రంగాల్లో రాణిచాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ 4వ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ బాసీత్ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హనుమకొండ వాస్తవ్యులు పింగిలి రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచితంగా దుస్తువులు (పిటి డ్రెస్ లు ) పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు దుస్తువులు పంపిణి చేశారు. స్థానిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి మొదటగా విద్యార్థులు తమ కరతాల ధ్వనుల నడుమ అపూర్వ స్వాగతం పలికారు, పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు అందరూ చదువు పై శ్రద్ధ వహించాలని, ప్రధానంగా 10వ తరగతి అనంతరం విద్యార్థి జీవిత మలుపుకు కీలకంగా ఉండే తరుణం కాబట్టి విద్యార్థుల భవిష్యత్ పై తల్లితండ్రులు కన్నా ఉపాధ్యాయుల ప్రభావం చాలా ఉంటుందని విద్యార్థుల అభ్యున్నతికి కీలక భూమిక పోషించాలని కోరారు. జీవితంలో ఎన్ని అవంతరాలు ఉన్న చదువు పై ప్రత్యేక ద్రుష్టి సారించాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వంతో పాటుగా దాతల రూపంలో కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. గతంలో కూడా పాఠశాల అభివృద్ధి కొరకు క్రిడాయి అసోసియేషన్ వారు పలు నిర్మాణాలు చేపట్టడం పట్ల ఎమ్మెల్యే గారు వారిని అభినందించారు. పాఠశాల మౌళిక వసతులు, అభివృద్ధికి కావాల్సిన నిధులు కల్పిస్తానని, తక్షణ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే నిధుల నుంచి 3లక్షలు నిధులు మాజూరు చేస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# తోరూర్‌లో ఘనంగా బోనాల పండుగ

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఉత్సవాల్లో పాల్గొన్న తిరుపతిరెడ్డి
- ఎడ్ల బండిపై వచ్చిన తీరు అందరినీ ఆకట్టుకుంది





**తోరూరు ప్రతినిధి, ఆగస్టు 14(పిసిడబ్ల్యూ న్యూస్):**బోనాల పండుగ వచ్చిందంటే గ్రామీణ ప్రాంతాలలో రైతులలో ఎంతోఉత్సాహాన్ని కలిగిస్తుంది. బోనాల పండుగ సందర్భంగా వారికున్న ఎద్దులను ఒకరోజు ముందు నుండి మంచి ఆహారాన్ని అందిస్తూ రంగురంగుల కలర్లను అద్దుతూ ఎద్దుల కొమ్ములకు ఆముదం పూసి వాటి కొమ్ములకు పట్టీలు కట్టి మెడలో గనగన మోగే గంటలను ఏర్పాటు చేస్తారు. వారికున్న ఎడ్లబండ్లను ముస్తాబు చేసి ఇంట్లో నీ కుటుంబ సభ్యులు అంతా కలిసి ఎడ్లబండ్లలో బోనాలు తీసుకువెళ్తూ ముత్యాలమ్మ గుడి చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి వారి మొక్కలను తీర్చుకునే వారు ఆ కాలంలో. అంతరించిపోతున్న పశువులు అధునాతనంగా వస్తున్న పరికరాలు రకరకాల వాహనాలలో గత కొంతకాలంగా ముత్యాలమ్మ దేవాలయానికి వెళ్ళటం ఆనవాయితీగా మారింది. పాతకాలం నాటి పద్ధతులను అనుసరిస్తూ తోరూర్ పట్టణం నుండి ముత్యాలమ్మ దేవాలయం వరకు ఎడ్ల బండి పై వచ్చిన తిరుపతిరెడ్డిని చూసి అక్కడి భక్తులు కొందరు పాత రోజులను గుర్తు తెచ్చుకున్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూరు పట్టణంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న సమన్వయ కమిటీ సభ్యులు హనుమాన్ల తిరుపతిరెడ్డి ముత్యాలమ్మ తల్లి మొక్కులను ఎడ్ల బండి పై ఊరేగింపుగా వచ్చి మొక్కలను తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య ,వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు గంజి విజయ్ పాల్ రెడ్డి, అచ్చిరెడ్డి ,మెరుగు మల్లేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యాపారులు నిబంధనలు పాటించాలి

- జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి విజయ్ కుమార్



**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** తూనికలు, కొలతల శాఖ నిబంధనలు, చట్టాలపై వినియోగదారులు వ్యాపారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి విజయకుమార్ తెలిపారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని ఎరువుల దుకాణాలు, ఇతర వ్యాపార సముదాయాల్లో తూనీకలు కొలతల శాఖ అధికారులు తనిఖీ నిర్వహించారు.నిబంధనలు అతిక్రమించిన వ్యాపారులకు జరిమానా విధించారు. పలువురుపై కేసు నమోదు చేశారు.విజయకుమార్ మాట్లాడుతూ....వ్యాపారులెవరైనా తూకం రాళ్లు, కాంటాలు అయితే రెండేళ్లకొకసారి, ఎలక్ట్రానిక్ కాంటాలు అయితే ఏడాదికి ఒకసారి కాంటాలు సరిచూసుకొని తూనికలు కొలతల శాఖ వారితో ముద్రలు వేయించుకోవాలని తెలిపారు.తనిఖీల్లో పట్టుబడితే జరిమానాలు విధించడంతోపాటు, కేసులు నమోదు చేస్తామని తెలిపారు. తూనీ కల యంత్రాలకు సీన్లు తప్పనిసరిగా ఉండాలని , లేని వాటిని వినియోగించి పట్టుపడితే చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారులు అధిక ధరలకు సరుకులు విక్రయించిన, తూకాల్లో తేడాలు ఉన్నట్లు వినియోగదారులు గుర్తించిన సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ఆహార పదార్థాల తయారీకి తప్పనిసరి అనుమతి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఐసి జిల్లా బాధ్యుడు వింజమూరి సుధాకర్ పాల్గొన్నారు.

# ఒబిసి న్యాయవాదుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- సామాజిక న్యాయానికి న్యాయవాదులు ముందుండాలి

**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 25 న హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర స్థాయి బి.సి న్యాయవాదుల సదస్సును జయప్రదం చేయాలని ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు పొన్నం దేవారాజ్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని వరంగల్ బార్ అసోసియేషన్ లో వరంగల్ బార్ అద్యక్షులు తీగల జీవన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని, వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఐ ఎల్ పి ఎ నాయకులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం ఎవరికి దక్కాల్సిన వాటా వారికి దక్కాలని, స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా, స్వేచ్ఛ, సమానత్వం కోసం రాజ్యాంగం వ్రాసుకున్నా 90 శాతం ప్రజలకు ఇంకా న్యాయం జరగడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, మాజీ అధ్యక్షులు అంబరీష్ రావు, తాల్లపల్లి జనార్ధన్ గౌడ్, చిల్లా రాజేంద్రప్రసాద్, ఆనంద్ మోహన్, బార్ కౌన్సిల్ సభ్యులు దుస్స జనార్ధన్ మాట్లాడుతూ.. సామాజిక న్యాయ సమరంలో రాజ్యాంగం, చట్టం తెలిసిన న్యాయవాదులు ముందుండాలని, బి.సి సమాజం ఐక్యతగా సాగి చట్టసభల్లో, న్యాయ వ్యవస్థలో వారి వాటా వారు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 25 న హైదరాబాద్ లో జరుగు బి.సి న్యాయవాదుల రాష్ట్ర సదస్సుకు న్యాయవాదులు హాజరై వియవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్రక్మంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు మాధవ కృష్ణ, సాయిని నరేందర్, నరహరి, వరంగల్ బార్ అససియేషన్ ఉపాధ్యక్షులు పగడాల సుదర్శన్, హన్మకొండ జిల్లా బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి లడే రమేష్, మాజీ ప్రధానకార్యదర్శి గునిగంటి శ్రీనివాస్, న్యాయవాదులు పులి సత్యనారాయణ, ఆంజనేయులు గౌడ్, దయాల సుధాకర్, కోటేశ్వరరావు, బొమ్మ నాగరాజు, యుగేందర్, రాయబారపు భిక్షపతి, అనిల్, వినయ్, సుందర్ రామ్, రామనాథం, జిలకర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# వాహనాల తనిఖీల్లో దొరికిన గంజాయి...

- సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్



**సుల్తానాబాద్: ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** సుల్తానాబాద్ పెద్ద చెరువు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా కరీంనగర్ నుండి పెద్దపల్లి వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు అనుమానాస్పదంగా కనిపించడంతో తనిఖీ చేయగా అతని వద్ద ఉన్న బ్యాగులో 3.92 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు,దాని విలువ సుమారుగా 98000/- రూపాయలు ఉంటుందని సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వేణుగోపాల్, ఏఎస్ఐ తిరుపతి, కానిస్టేబుల్ తిరుపతి, గణేష్, హెూంగార్డ్ సంపత్ పాల్గొన్నారు.

# పరకాల ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావిణ్య



**పరకాల, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** డెంగ్యూ, మలేరియా, వి షాహారానికి సంబంధించి అత్యవసరమైన మందులను స్టాక్ ఉంచుకోవాలని హ నుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. సోమవారం పరకాల లోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో వార్డులలో ఉన్న పేషెంట్స్ తో ముఖాముఖిగా మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అత్యవసరమైన మందులను తగినన్ని అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి మలేరియా,డెంగ్యూ జ్వరాలకు సంబంధించిన కిట్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. జ్వరాలకు ఇక్కడే రాపిడ్ టెస్టులు నిర్వహించి వైద్యం చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని అన్ని రిజిస్టర్లను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్లేట్లెట్ కౌంట్ ను తెలుసుకోవడానికి ఉపయోగించే యంత్రాన్ని ఏదైనా పిహెచ్సి నుంచి తెప్పించి ఇక్కడ ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్డిఓ నారాయణ ,డి ఎం హెచ్ ఓ లలిత, ఆసుపత్రి సూపర్డెంట్ గౌతమ్ చౌహన్, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు..

# విద్యార్థులు జాతీయ జెండాతో ర్యాలీ..

- అఖిలభారత విద్యార్థి పరిషత్ సుల్తానాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో....

**సుల్తానాబాద్: ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సుల్తానాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో స్వాత్రంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 600 మంది విద్యార్థులతో తిరంగా ర్యాలి నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి తోట లవణ్ కుమార్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విభాగ కన్వీనర్ అజయ్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ సోషల్ మీడియా కో కన్వీనర్, శ్రీపతి సాయి తేజ, కరీంనగర్ విభాగ్ హాస్టల్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ రిషి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్, నాయకులు సందీప్, అభి, రాకేష్ వినయ్, సిద్ధార్థ నితిన్ అన్వేష్, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యుత్ తీగలను రేకుల పైకప్పు నుండి తొలగించి సమస్యను పరిష్కరించండి



**రామడుగు, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామం లోని పదో వార్డుకు చెందిన నాగసముద్రం స్వామి అనే వ్యక్తి రేకుల షెడ్డుపై నుండి విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, విద్యుత్తు తీగలను తొలగించాలని 2023మే19 గుండి విద్యుత్ శాఖ ఏఈకి దరఖాస్తు చేసుకున్నానని, విద్యుత్ అధికారులు ఎస్టిమేషన్ వేసిన అనంతరం 2024ఫిబ్రవరి12న డిడి చెల్లించానని, ఆరు నెలలు గడిచినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు నేటికీ విద్యుత్ తీగలను తొలగించడం లేదని తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నాడు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

## - జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్

**తిరుమలాయపాలెం,ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ నుముల రేవంత్ రెడ్డి ఆగస్టు 15న గురువారం వైరా నియోజకవర్గంలో కొత్త గూడెం భద్రాద్రి జిల్లాలో నిర్వహించిన పర్యటనను విజయ వంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఆగస్టు 15తేదీన ముందుగా గోదావరి సీతారాం ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరుగుతుందని తర్వాత వైరాలో బహిరంగ సభ జరుగుతుందని అక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రుణమాఫీ విడుదల చేస్తారని తెలిపారు.ఈ బహిరంగ సభలో రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి,రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుక చౌదరి,మంత్రులు ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొంటారని ఈ బహిరంగ సభకు ప్రజలందరూ భారీగా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల అశోక్,మండల కాంగ్రెస్ నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి,పెరుమళ్ళపల్లి బాలస్వామి,మీసాల వెంకటేశ్వర్లు, చలమల నర్సిరెడ్డి,ఉండేటి ప్రకాష్,దోమల రమేష్, ఉబ్బని కార్తీక్,కొప్పుల రాజేష్,పదముత్తు కనకరాజు, పూజా వెంకటరత్నం,ఏగూరి దాసు,తుమాటి అబ్రయ్య, ఉండేటి ధర్మరాజు,నూక తొట్టి సాల్మన్,పదముత్తు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భక్తిని పెంపొందించుకోవాలి

## - జిల్లా కార్యవర్గ సభ్యులు చందు రాజ్ కుమార్

**నెల్లికుదురు,ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని జిల్లా కార్యవర్గ సభ్యులు చందు రాజ్ కుమార్ కోరారు.బుధవారం మండల కేంద్రంలోబీజేవైఎం ఆధ్వర్యంలో హర ఘర్ ఫిరంగి కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి భారతీయుడు దేశభక్తి భావం కలిగి వుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజేపీపి మండల అధ్యక్షులు భవాని ప్రసాద్,బిజేవైఎమ్ మండల అధ్యక్షులు మాధవత్ సురేష్,మండల ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల శివ సాయి గౌడ్,తోట సురేష్,తోట రమేష్,రాజా గౌడు,చట్ల సంతోష్,నిమ్మ కంటి యాకన్న,వంగాల రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

## - నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం.సురేష్

**నర్సింహులపేట,ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సింహులపేట ఎస్సైగా ఎం సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు నరసింహుల పేట ఎస్సైగా సతీష్.పనిచేస్తున్న కొరివి ఎస్సైగా బదిలీ అయ్యారు. నూతన ఎస్సై ఎం సురేష్ సిబ్బందితో సమావేశమై మండల పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు.ఆయన మండలంలో ఎంతటి వారైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండలంలో శాంతి భద్రతలను పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన ఎస్సై మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసుకున్నారు.ఆలయ సిబ్బంది నూతన ఎస్సై కి ఘనంగాసాల్వతో సత్కరించారు.

# సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి




**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్




సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వసతి గృహాల స్థితిగతులు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమ అమలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పట్ల అధిక శ్రద్ధ చూపించాలని, గ్రామాలలో పట్టణాలలో చెత్త ఎక్కడ పేరుకు పోకుండా చూడాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో వైరల్ వ్యాధి గ్రస్తులకు మెరుగైన వైద్యం అదే విధంగా చూడాలని అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మేర మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో పెట్టాలని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ వసతి గృహాలలో పారిశుద్ధ్య మెరుగ్గు పర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని ఉన్నతాధికారులు వసతి గృహాల సందర్శించి విద్యార్థులకు అవసరమైన కనీస సదుపాయాలు ఉండేలా చూడాలని, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతను పరిశీలించాలని సీఎస్ సూచించారు. వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా తగిన పర్యవేక్షణ ఉంచాలని అన్నారు. ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం అమలు చేశామని, ఈ స్ఫూర్తి క్షేత్రస్థాయిలో నిరంతరం కొనసాగేలా చూడాలని అన్నారు. ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పరకాల లో 100 టైఫాయిడ్ కేసులు , 70 కేసులు కమలాపురం లో నమోదు అయ్యాయి , అన్ని ప్రాంతాల్లో జ్వరం తో బాధ పడుతున్న వారికి తమ దగ్గర్లో ఉన్న పి.ఎచ్.సిలల్లో ర్యాపిడ్ టెస్టు లు ఎప్పటికప్పుడు చేయిస్తున్నాం. ఈ నెలలో మొత్తం గా 2200 ఓ.పిలు నమోదయ్యాయి, అందుల్లో 650 కేసులు సాధారణ జ్వరం గా నమోదు అయ్యాయి వీరందరూ పారాసెటమాల్ మందుల ద్వారా త్వరలోనే కోలుకున్నారు , అన్ని మున్సిపాలిటీ ప్రాంతాల్లో పారిశుధ్య, శానిటేషన్ చేయించామని అన్నారు. అన్ని గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం పట్ల అన్ని విధాలుగా ప్రయత్నాలు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, గ్రేటర్ మునిసిపల్ కమీషనర్ అశ్వని తానాజీ వాకడే, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామడుగు బ్రిడ్జి అతి త్వరలో ప్రారంభిస్తాం

- భూనిర్వాసితులకు న్యాయం చేస్తాం
- చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం



**రామడుగు, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు వాగుపై కొత్తగా నిర్మించిన బ్రిడ్జిని పరిశీలించిమేడిపల్లి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యంతో నాలుగు మండలాల రాకపోకలకు నిలయంగా మారిన రామడుగు బ్రిడ్జి నిర్లక్ష్యానికి గురైందని రామడుగు మండల అధికారులతో కలిసి బ్రిడ్జి యొక్క భూనిర్వాసిత రైతులతో మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో మీకు న్యాయం చేస్తూ మీకు రావలసిన పరిహారం వెంటనే చెల్లించే విధంగా చర్య తీసుకుంటూ రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తక్షణమే నూతన బ్రిడ్జిపై నుంచి ప్రజలందరికీ వెసులుబాటు అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎంపీడీవో తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ రామడుగు మాజీ ఎంపీపీ జవాజి హరీష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ బాపు రాజు మామిడాల నాగరాజువెలిచాల వీర్లనర్సింగరావుకర్ణశ్రీనివాస్ఆడెపు రంగన్న ములుగు రాజశేఖర్ గౌడ్ తడగొండ హనుమంతు నర్సింగ్ బాబు తడగొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హెడ్‌కానిస్టేబుల్‌కు ప్రెసిడెంట్ మెడల్.. అభినందించిన డీజీపీ



**హైదరాబాద్,ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌కు చెందిన ఓ హెడ్ కానిస్టేబుల్‌కు ప్రతిష్ఠాత్మక ప్రెసిడెంట్ మెడల్( ఫర్ గ్యాలెంట్రీ పతకం దక్కింది. మాదాపూర్ సీసీఎస్‌లో పనిచేస్తున్న యాదయ్య అనే హెడ్ కానిస్టేబుల్‌కు ఈ అవార్డు రావడం పట్ల రాష్ట్ర డీజీపీ జితేందర్ , అడిషనల్ డీజీపీ సంజయ్‌కుమార్, ఐజీలు విజయ్‌కుమార్, రమేశ్ అభినందించి, శాలువాతో సన్మానించారు.2022 జులై 25న నిరంజన్ నీలంనల్లి, రాహుల్ అనే ఇద్దరు చైన్‌స్నాచర్లు మహిళ మెడలోంచి గొలుసు లాక్కొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు గాలింపు చేపట్టిన హెడ్ కానిస్టేబుల్ యాదయ్య, కానిస్టేబుళ్లు రవి, దీబేష్ కేసును చాలెంజ్‌గా తీసుకుని సీసీ ఫుటేజీలు, బాధితురాలి వాంగ్మూలం ప్రకారం విచారణ ప్రారంభించారు.జులై 26వ తేదీన బొల్లారం ఎక్స్‌రోడ్‌లో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా వారిపై మారణాయుధాలతో దాడులు చేశారు. హెడ్ కానిస్టేబుల్ యాదయ్య చాతిపై కత్తితో దాడి చేసి పారిపోయేందుకు యత్నించారు. తీవ్రంగా రక్తమోడుతున్నా గాని ఇద్దరు నిందితులను పట్టుకుని పోలీసులకు అప్పగించారు.తీవ్రంగా గాయపడ్డ యాదయ్య 17 రోజుల పాటు ఆస్పత్రిలో వైద్య చికిత్సల అనంతరం కోలుకున్నాడు. అనంతరం ఇద్దరు నిందితులను విచారించగా వీరు కర్ణాటకలోని గుల్బర్గ జిల్లా అశోక్‌నగర్ పోలీసు స్టేషన్‌పై దాడి, పలుచోట్ల దోపిడి, దొంగతనాలకు పాల్పడిన కేసులున్నట్లు పోలీసులు గుర్తించారు.

# ఒప్పందాల పర్యవేక్షణకు ఇన్వెస్టర్స్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు

## - పదేండ్లలో 1ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ - ప్రపంచంతోనే పోటీ పడతాం.. పక్క రాష్ట్రాలతో కాదు - కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ, జాతీయ స్థాయి కంపెనీలతో చేసుకునే ఒప్పందాలు ఎప్పటికప్పుడే కార్యరూపందాల్చేలా కొత్తగా తెలంగాణ ఇన్వెస్టర్స్ టాస్క్ ఫోర్స్ వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.టెక్నాలజీ,స్కిల్స్,ఫార్మా,లైఫ్ సైన్సెస్ తదితర రంగాల్లో అపారమైన అవకాశాలున్న తెలంగాణలో పెట్టుబడుల భద్రతకు ప్రభుత్వమే భరోసా ఇస్తుందని చెప్పారు.రాబోయే పదేండ్లలో తెలంగాణను 1ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందుకోసం తెలంగాణ ది ఫ్యూచర్ స్టేట్ నినాదంతో ప్రజాప్రభుత్వం పకడ్బందీగా ప్రణాళికలను అమలుచేస్తున్నట్లు తెలిపారు.ఆర్థికాభివృద్ధిలో తెలంగాణ ప్రపంచంతోనే పోటీపడుతుంది కానీ పక్క రాష్ట్రాలతో కాదని సీఎం అన్నారు.హైదరాబాద్, సికింద్రాబాద్,సైబరాబాద్ తర్వాత నాలుగో నగరమైన ఫ్యూచర్ సిటీని ప్రపంచ అవసరాలు తీర్చగలిగేలా 'చైనా వన్ ప్లస్ కంట్రీ' స్థాయిలో ఉంటుందని చెప్పారు.దిగ్గజ ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ కోకాపేటలో నూతనంగా ఏర్పాటుచేసిన క్యాంపస్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఉన్నతాధికారులు,కాగ్నిజెంట్ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.కొత్త క్యాంపస్ ఏర్పాటుతో కాగ్నిజెంట్ సంస్థకు దేశంలోనే హైదరాబాద్ అతిపెద్ద కేంద్రంగా మారిందని,ప్రస్తుతం సుమారు 65వేల మంది ఉద్యోగాలు చేస్తున్నారని,తద్వారా తెలంగాణలో ఉద్యోగాలు కల్పించే రెండో అతిపెద్ద సంస్థగా కాగ్నిజెంట్ ఎదగడం గొప్ప విషయమని ముఖ్యమంత్రి అభినందించారు.దావోస్ పర్యటనలో అంగీకారం కుదిరితే,కేవలం ఆరు నెలల వ్యవధిలోనే కాగ్నిజెంట్ వారు హైదరాబాద్ లో నూతన క్యాంపస్ ఏర్పాటు చేయడం రికార్డు అని సీఎం అభినందించారు.శతాబ్దాల మనగడలో హైదరాబాద్ నేడు విశ్వనగరంగా ఎదిగిందని,దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ మద్దతుతో ఉమ్మడి రాష్ట్రంలో నాటి సీఎం నేదురుమల్లి ఐటీ పార్కుకు శంకుస్థాపన చేసిన నేపథ్యమే హైదరాబాద్ ను ఐటీలో మేటిగా నిలబెట్టిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.ఉమ్మడి రాష్ట్రంలోగానీ,తెలంగాణ ఏర్పాటు తర్వాతగానీ పాలకులు హైదరాబాద్ విషయంలో రాజకీయ భేదాభిప్రాయాలను పక్కనపెట్టారని,ప్రస్తుత ప్రపంచ అవసరాల దృష్ట్యా తాము నిర్మిస్తోన్న ఫ్యూచర్ సిటీ హైదరాబాద్ అభివృద్ధిని మరో స్థాయికి తీసుకెళుతుందని సీఎం తెలిపారు.పెట్టుబడుల సాధన కోసం ఇటీవల చేపట్టిన అమెరికా,దక్షిణ కొరియా పర్యటనలు విజయవంతం అయ్యాయని,ఒక్క అమెరికాలోనే సుమారు 31వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రాబట్టగలిగామని, తద్వారా దాదాపు 30వేల ఉద్యోగాలు వస్తాయని ముఖ్యమంత్రి తెలిపారు.రాబోయే రోజుల్లో కూడా పెట్టుబడులు,ఒప్పందాల ప్రక్రియ కొనసాగుతుందని సీఎం అన్నారు.తెలంగాణకు మొత్తం మూడు వలయాలు ఉంటాయని, కోర్ అర్బన్ హైదరాబాద్ మొదటి వలయమైతే,రీజనల్ రింగ్ రోడ్డు వరకు ఉండే రెండోదైన సెమీ అర్బన్ వలయంలో మాన్యుఫ్యాక్చరింగ్ హబ్స్, ఫ్యూచర్ సిటీ ఉంటాయని,ఇక మూడో వలయమైన రూరల్ తెలంగాణలోని గ్రామాలను ఆసియాలోనే ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రపంచ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ ఐటీ రంగాన్ని కొత్తపుంతలు తొక్కిస్తున్నట్లు చెప్పారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని అన్నింటితో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి గారు భావిస్తున్నారని ఐటీ మంత్రి తెలిపారు.తెలంగాణ యువతలో నైపుణ్యాలు పెంచి గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే ప్రజాప్రభుత్వం సరికొత్తగా ఏఐ సిటీని నిర్మిస్తోందని, సెప్టెంబర్ లో ప్రతిష్టాత్మక ఏఐ గ్లోబల్ సదస్సును కూడా నిర్వహిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.